# అనుబంధపు పాఠాలు

# పౌలు పాత నిబంధనను ఉపయోగించడం

రోమా పత్రికలో పౌలు తరచుగా పాత నిబంధనను కోట్ చేశాడు, కాని "యూదుల సమస్యపైన" ఈ భాగంలో కన్పిస్తున్నట్టు మరెక్కడా కన్పించదు (అధ్యాయాలు 9నుండి 11వరకు). పౌలు పాత నిబంధననే కోట్ చేస్తున్నాడో లేక పాత నిబంధన మూల వాక్యం వంటి పదజాలాన్నే ఉపయోగిస్తున్నాడో చెప్పడం ఎల్లవేళలా అంత సులభం కాదు. అందువలన, 9నుండి 11 అధ్యాయాలవరకు ఖచ్చితంగా ఎన్ని కొటేషన్లు కన్పిస్తాయో మనకు తెలియదు. అంచనాలు 20నుండి[1] 30వరకు[2] మారుతుంటాయి – కాని ఈ మూడు అధ్యాయాలలో పౌలు సమృద్ధిగా పాత నిబంధన లేఖనాలను ఉపయోగించాడని మాత్రం వ్యాఖ్యానకర్తలందరు అంగీకరిస్తారు.

ప్రశ్నలో ఉన్న పాత నిబంధన లేఖన భాగాలను తనిఖీ చేయి (సాధారణంగా సెప్టూజంటునుండి) పౌలు దాదాపు మక్కీకి మక్కీ ఒక లేఖన భాగాన్ని దించినట్లు కొన్నిసార్లు కన్పిస్తుంది. కొన్నిసార్లు పాత నిబంధన మూల వాక్యాన్ని అతడు పేరఫ్రేజ్ చేశాడు. కొన్నిసార్లయితే ఆ లేఖన భాగం యొక్క ఆలోచనను కేవలం యిచ్చేవాడు. ఆ యా సందర్భాలలో రెఫరెన్సులను మిళితం చేసేవాడు. పైగా, అసలున్న భావం గాక పాత నిబంధన వచనాలకు వ్యత్యాసమైనవాటిని అతడు తరచుగా యిచ్చేవాడు.

ఈ భాగంలో పౌలు పాత నిబంధనను ఉపయోగించడానికి సంబంధించి, మూడు విషయాలను గమనించవలసియుంటుంది. (1) దేవుడు వారితో చేసిన వాగ్దానాల విషయంలో తప్పిపోలేదని యూదులను ఒప్పించడం పౌలు యొక్క ప్రాథమిక ఉద్దేశమై యుంది – అందువలన అతడు వారు గుర్తించిన అధికారాన్ని – పాత నిబంధనను సూచించాడు, మరియు వారు బాగుగా ఎరిగిన రీజనింగ్‌ను ఉపయోగించాడు. "తన దినాల్లోని రబ్బీలు చెప్పే భాష్యపు పద్ధతికి అనుగుణంగా పౌలు పాత నిబంధనను ఉపయోగించాడు. అతని వాదనలు మరియు లేఖనముల ఉపయోగము మొదటి శతాబ్దపు యూదులైన తన పాఠకులనేకులను బహుగా ఒప్పింపజేసే విధంగా ఉన్నాయి" అని Richard Batey వ్రాశాడు.[3]

(2) పౌలు యొక్క లేఖనాల ఉపయోగం నేడు మనం ఉపయోగించే విధానానికి అంత వ్యత్యాసమయ్యింది కాదు. మనం లేఖన భాగాలను ముక్కలుగా, తునకలుగా వాడతాం. నేటి సమస్యలను చేర్చేలా లేఖన భాగముల వర్తింపును మనం విస్తరింపజేస్తాం. ("ఒక యిల్లు తనకు తానే విరోధముగా వేరుపడినయెడల, ఆ యిల్లు నిలువేరదు"; మార్కు 3:25 చూడు). లేఖనాల్లోనుండి మనం ఉక్తులను అప్పు తెచ్చుకున్నను భాష యొక్క అలంకారాలుగా వాటిని వాడతాం (కనుపాప) "కంటిపాప" (కీర్తన 17:8 చూడు) మరియు "వస్త్రపు చెంగు" (మత్తయి 9:20 చూడు; KJV).

(3) పౌలు దేవునిచే ప్రేరేపింపబడ్డాడు. పాత నిబంధన లేఖన భాగమునుండి న్యాయ సమ్మతమైన వర్తింపు ఏమైయుంటుందో, ఆత్మద్వారా అతనికి తెలుసు. నేను,

నీవు ఆత్మచే ప్రేరేపింపబడినవారం కాదు గనుక పాత నిబంధన లేఖనాల వర్తింపు విషయంలో మనం బహు జాగ్రత్తగా ఉండాలి.

దేవిడ్ రోపర్

---

సూచనలు

[1]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 302. [2]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 121. [3]Richard A. Batey, *The Letter of Paul to the Romans,* The Living Word Commentary series (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 133-34.

# దేవుడు మరియు ఇశ్రాయేలు

రోమా 9–11 యొక్క మన పఠనంలో రెండు కఠినమైన వచనాల దగ్గరకు వచ్చాం: 11:25, 26. ఈ వచనాలను వ్యాఖ్యానించడంలో ఒక సమస్య ఏమంటే, భౌతికమైన ఇశ్రాయేలు దేశము యింకను దేవుని "ఏర్పరచబడిన" దేశమైయున్నట్టు అనేకులు ఆలోచిస్తారు. దేవుడు యూదులతో చేసిన వాగ్దానాలను యింకను నెరవేర్చవలసియుంది, కొన్ని ఆశీర్వాదముల విషయంలో ఆయన వారికి యింకా అచ్చియున్నాడని కొందరు నమ్ముతారు. గనుక, వచనాలు 25, 26లను మనం చదువుటకు ముందు ఇశ్రాయేలు గురించి కొంత నోట్సు అవసరమైయుంది.

## "సాధారణ ఎన్నిక" VS. "ప్రత్యేకమైన ఎన్నిక"

ఏర్పరచబడిన దేవుని ప్రజలను గూర్చి మనం అర్థం చేసికోవలసిన సత్యాల్లో ఒకటి ఏమంటే – మెస్సీయను ("క్రీస్తు") లోకములోనికి తెచ్చే దేవుని "ఏర్పాటును" నెరవేర్చడానికి ఈ దేశాన్ని వాడుకోవాలనేది ఇశ్రాయేలును ఏర్పరచుకొనడంలో ఆయన చిట్ట చివరి ఉద్దేశమైయుంది. తన ఏర్పరచుకొన్న జనముగా, ఇశ్రాయేలుకు కొన్ని వాగ్దానాలు చేయబడ్డాయి, కాని ఇశ్రాయేలు (యాకోబు) భౌతిక సంతతిలో ప్రతి ఒక్కని విమోచించ డానికి దేవుడు ఎన్నడూ వాగ్దానం చేయలేదు. Leon Morris యిలా రాశాడు,

> … తన ప్రజలుగా ఉండడానికి దేవుడు ఇశ్రాయేలును ఏర్పరచుకున్నాడు, ఒక ప్రత్యేకమైన విధానంలో తన ఉద్దేశాలను నెరవేర్చుకొనుటకు సాధనమైన ప్రజలు. వారు ప్రత్యక్షతను మరియు అనేకమైన దీవెనలను పొందువారైయున్నారు ([రోమా] 9:4–5 పోల్చి చూడు). … వీటిలో ఏదియు జాతియావత్తు రక్షింపబడతారని ఉద్దేశింపబడలేదు.[1]

యూదుడైయుండ (ధర్మశాస్త్రమును, సున్నతియను ఆచారమును కలిగియుండి)డమే నిత్య రక్షణకు పూచీ అని కొందరు రబ్బీలు నమ్మినట్టు గత పరిశీలనలో మనం గుర్తించాం, కాని దేవుని వాక్యం అలా ఉపదేశించలేదు. ఇశ్రాయేలు కథ అంతటిలో, దేవునికి నమ్మకస్థులైన వారికంటే నమ్మకస్థులు కానివారే ఎల్లప్పుడును ఎక్కువ మందిగా ఉన్నారు.

ఇశ్రాయేలుకు సంబంధించి, "సాధారణ ఏర్పాటుకును," "ప్రత్యేకమైన ఏర్పాటుకును"[2] Jim McGuiggan మధ్య యిలాటి వ్యత్యాసాన్ని చేశాడు. లోకాన్ని ఎవరి ద్వారా ఆశీర్వదింపబూనాడో ఆ ప్రజలుగా ఇశ్రాయేలు దేశాన్ని దేవుడు ఎన్నుకున్నాడు అనేది దేవుని "సాధారణ ఏర్పాటుకు" సంబంధించినదైయున్నది. "ప్రత్యేకమైన ఏర్పాటు" అనేది "ఇశ్రాయేలులో ఇశ్రాయేలును" ఏర్పాటు చేసికొనడం (రోమా 9:6 చూడు) – ఆయన రక్షించే విశ్వాసులు.

## ఇశ్రాయేలుకు దేవుని వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి

హారానులో దేవుడు అబ్రాహాముకు ప్రత్యక్షమై తాను చూపించబోయే దేశము (ఆదికాండము 12:1), అంటే కనానుకు పయనించుమని అతనికి తెలిపాడు. ఆ సమయంలో దేవుడు అబ్రాహాముకు ప్రత్యేకమైన వాగ్దానాలు చేశాడు:

> నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగానుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్త వంశములన్నియు నీయందు ఆశీర్వదింపబడును (ఆదికాండము 12:2, 3).

పలు సంవత్సరాల తరువాత, దేవుడు అబ్రాహాముకు యిలా తెలిపాడు:

> నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్ర తీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను; నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదింపబడుదురు … (ఆదికాండము 22:17, 18).

ఈ వాగ్దానాలన్నీ నెరవేర్చబడ్డాయి. అబ్రాహాము యొక్క భౌతికమైన సంతతి ఆకాశ నక్షత్రాలవలె, సముద్ర తీరాన ఇసుక రేణువులవలె అధిక సంఖ్యాకులయ్యారు. "గొప్ప జనము" [దేశము] (భౌతికమైన ఇశ్రాయేలు) అబ్రాహామును తమ "తండ్రి" అంటారు. అబ్రాహాము పేరు లోక వ్యాప్తంగా గౌరవించబడుతుంది.

వాగ్దానంలో అతి ముఖ్యమైన భాగం అబ్రాహాము సంతానం ద్వారా భూమిమీద నున్న సకల జనములు ఆశీర్వదింపబడుదురు, అనేదనుకో. ఆదికాండం 22:18 వాగ్దానాలను పౌలు గలతీయులకు 3లో సూచించాడు: "అబ్రాహామునకును అతని సంతానము నకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు 'సంతానములకును' అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ 'సంతానమునకును' అనెను; ఆ సంతానము క్రీస్తే" (16 వచనం). క్రీస్తు (యేసు) రానే వచ్చారు. అబ్రాహాము వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి.

యూదులు యింకను దేవునిచే ఏర్పరచబడిన జనాంగమై ఉన్నారని నమ్మేవారు యిలా ఆక్షేపిస్తారు, "అబ్రాహాము సంతానానికి దేవుడు కనాను దేశాన్ని స్వతంత్రం జేస్తానన్నాడు – ఆ వాగ్దానం యింకను నెరవేర్చబడే విధానంలో ఉంది" అని. దేవుడు అబ్రాహాముతో యిలా అన్న మాట వాస్తవం, "నీకును నీ తరువాత నీ సంతతికిని నీవు పరదేశివైయున్న దేశమును, అనగా కనానను దేశమంతటిని నిత్య స్వాస్థ్యముగా ఇచ్చి వారికి దేవుడనైయుందును" (ఆదికాండము 17:8).[3] ఈ వాగ్దానము ఇస్సాకుకును తరువాత యాకోబుకును తిరిగి చెప్పబడింది (26:3, 4; 28:13, 14; ద్వితీయోపదేశ కాండము 34:1–4 చూడు). ఈ వాగ్దానం యొక్క విస్తీర్ణత యెహోషువ 1:4లో పలుకబడింది: "అరణ్యమును ఈ లెబానోను మొదలుకొని మహా నదియైన యూఫ్రటీసు[4]

నదివరకును హిత్తీయుల దేశమంతయు పడమట మహాసముద్రమువరకును మీకు సరిహద్దు" [మధ్యధరా సముద్రము].

దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడా? యెహోషువ 21లో ఈ సంగ్రహ ప్రతిపాదనలను కనుగొంటాం:

> యెహోవా ప్రమాణముచేసి వారి పితరుల కిచ్చెదనని చెప్పిన దేశమంతయు ఆయన ఇశ్రాయేలీయుల కప్పగించెను. వారు దాని స్వాధీనపరచుకొని దానిలో నివసించిరి. … యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు తప్పియుండ లేదు, అంతయు నెరవేరెను (43–44 వచనాలు).

ఇశ్రాయేలుకు తన వీడ్కోలు ప్రసంగంలో యెహోషువ యిలా అన్నాడు, "… మీ దేవుడైన యెహోవా మీ విషయమై సెలవిచ్చిన మంచి మాటలన్నిటిలో ఒక్కటియైనను తప్పియుండలేదని మీరు అనుభవ పూర్వకముగా ఎరుగుదురు; అవి అన్నియు మీకు కలిగెను, వాటిలో ఒక్కటియైనను తప్పియుండలేదు" (23:14).[5] సంవత్సరాల తరువాత, చెరనుండి యూదులు కనానుకు తిరిగి వచ్చిన తరువాత, వారు యెహోవాను స్తుతించి చెప్పినదేమనగా,

> దేవా యెహోవా,
> అబ్రామును ఏర్పరచుకొని,
> కల్దీయుల ఊరు అను స్థలమునుండి ఇవతలకు అతని రప్పించి
> అతనికి అబ్రాహామను పేరు పెట్టినవాడవు నీవే.
> అతడు నమ్మకమైన మనస్సు గలవాడవని యెరిగి,
> ……………………………………………………
> అతనితో నిబంధన చేసినవాడవు నీవే.
> నీవు నీతిమంతుడవైయుండి
> నీ మాట చొప్పున జరిగించితివి (నెహెమ్యా 9:7, 8).

తన భూ వాగ్దానాన్ని దేవుడు యూదులకు నెరవేర్చెనా? అవును, ఆయన నెరవేర్చాడు. తన వాగ్దానాలకు నమ్మకస్థుడైయుండడానికి, శతాబ్దాల తరబడి దాన్ని నెరవేర్చుతునే ఉండాలా? ఒకడు మరియొకనికి పది రూపాయలు యిస్తానని మాట యిచ్చి, ఆ పది రూపాయలు వానికి యిచ్చిన తరువాత, అతడు ఆ పది రూపాయలను పోగొట్టుకుంటే ఏమౌతుంది? మొదటివాడు రెండవవానికి ఆ పది రూపాయలు యివ్వవలసియుంటాడా? లేదు – దేవుడు యూదులకు భూమిని యివ్వవలసినవాడైయున్నాడా? లేదు. "యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నిటిలో ఏదియు తప్పియుండలేదు; అంతయు నెరవేరెను."

## ఇశ్రాయేలు తప్పి పోయింది ఎక్కడ?

రోమా 11:17–24లో పౌలు ఒలీవ చెట్టుయొక్క సాదృశ్యాన్ని ఉపయోగించి, "వారి అవిశ్వాసమువలన" అనేకమంది యూదులు చెట్టునుండి "విరిచివేయబడ్డారు"

(20 వచనం). ఇశ్రాయేలు ఎక్కడ తప్పిపోయారో ఉదహరించడానికి నేను మరొక సాదృశ్యాన్ని చెప్పనిమ్ము: రైల్వే ట్రాక్ సాదృశ్యం – అనేక సాదృశ్యాలవలె, యిది బహుగా క్లుప్తీకరించబడింది అది దూరంగా నెట్టకూడదు; కాని ఏమి సంభవించిందో నీ విద్యార్థులకు అర్థమయ్యేలా సహాయం చేయి.

మొదట, అబ్రాహామునుండి నిత్యత్వంవరకు రైలు పట్టాలు విస్తరించాయి (తరువాత పేజీలో ఉదాహరణ చూడు). ఈ పట్టాల మీద నడవమని దేవుడు ఇశ్రాయేలును కోరాడు.

మొదటి "స్టేషన్" ఆ మార్గంలో దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానాలు (ఆదికాండము 12:1–3; 22:17, 18; గలతీయులకు 3:16). తరువాత స్టేషన్ మోషే ధర్మశాస్త్రం. "అది అతిక్రమమునుబట్టి [వాగ్దానాలకు] చేర్చబడింది" (గలతీయులకు 3:19). "క్రీస్తునొద్దకు" యూదులను నడిపించడానికి ధర్మశాస్త్రము "బాలశిక్షకుడుగా" ఉండింది (గలతీయులకు 3:24) – మొదట ప్రధాన వ్యత్యాసం మన ఉదాహరణలో ఉంది.

యూదులు "ఆ పట్టాల మీద నిలిచియుండినట్టయితే," వారు యేసును మెస్సీయగా అంగీకరించియుండేవారే (మూడవ స్టేషన్), ఆయన మరణంనుండి మేలు పొందడం (నాల్గవ స్టేషన్), మెస్సీయ రాజ్య పౌరులవ్వడం – సంఘము (అయిదవ స్టేషన్). క్రీస్తు రక్తంవలన ముద్రింపబడిన "క్రొత్త నిబంధనను" వారు అవలంబించి యుండవలసింది, అది యిర్మీయా ద్వారా ప్రవచింపబడింది (యిర్మీయా 31:31–34; హెబ్రీయులకు 8:7–13 చూడు). తరువాత, విశ్వాసంవలన జీవించడం, దేవుడు, క్రీస్తుతోపాటు పరలోకంలో జీవించడానికి ఎదురు చూస్తూ కనిపెట్టడం – అది అంతిమ గమ్యం.

అది యూదా జాతి కొరకు దేవుని ఉద్దేశమును, ఏర్పాటునైయుంది. ఏదియెలాగున్నా, వారు పట్టాల మీద నిలువకుండ, యూదుల్లో అనేకులు యేసును మెస్సీయగా నిరాకరించారు. అయినా వారు మెయిన్ లైన్ మీదనే ఉన్నట్టుగా తలంచుతారు, గాని వారు దానిమీద లేరు, సందేహం లేదు. అవిశ్వాసపు ప్రక్కకు తొలిగిన పట్టల మీద ఉన్నారు (యోహాను 8:24 చూడు).

పాత నిబంధన కాలంలో, అన్యజనులు యూదులకు భిన్నమైన పట్టాల మీద ఉన్నారు. క్రీస్తు మోషే ధర్మశాస్త్రమను మధ్య గోడను పడగొట్టబడడంతో అది అంతమయ్యింది (ఎఫెసీయులకు 2:14, 15). క్రీస్తును వెంటాడడానికి యివ్వబడిన ఆహ్వానాన్ని అనేకులు అంగీకరించారు. విధేయతతో కూడిన విశ్వాసంవలన వారు "మెయిన్ లైన్" అని పిలువబడే దానికి మార్చుకున్నారు. (అన్యజనులు క్రీస్తును, సిలువను సంఘాన్ని దాటి మార్గంలో కలిసినట్టు చూపించబడింది. అయితే, వారు అలా చేయలేదనుకో. అన్యజనులకు సువార్త ప్రకటించినట్టు నొక్కి పలికే ఆరవ మజిలీ ఏర్పాటు చేశాం. దేవుడు యూదులకు చేసిన వాగ్దానాలనుండి తాము మేలు పొందుతున్నట్టు అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు గ్రహించనవసరముందని పౌలు రోమా 11:17, 18లో కామెంట్ చేశాడు.)

యేసును అంగీకరించి ఆయన చిత్తాన్ని జరిగించడంవలన యూదులు ఏ

సమయంలోనైనా మెయిన్ లైన్‌కు తిరిగి రావచ్చుననుకో. నేటివరకును, వారిలో అనేకులు "అలా చేయలేదని" చెప్పడానికి విచారిస్తున్నాను (రోమా 11:8).

## ముగింపు

పాత నిబంధన కాలంలో, భౌతికమైన ఇశ్రాయేలు దేవుని "ఏర్పరచబడిన" జనమై యున్నారు. నేడు, దేవుని సంఘము ఆత్మ సంబంధమైన "ఇశ్రాయేలు" (గలతీయులకు 6:16 చూడు). క్రైస్తవులు నేడు దేవుని "ఏర్పరచబడిన వంశమైయున్నారు" (1 పేతురు 2:9).


డేవిడ్ రోపర్

---

సూచనలు

[1]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 399. [2]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 317. [3]ఆదికాండము 17:8 భూమి "నిత్య స్వాస్థ్యంగా" యివ్వబడుతుందని చెప్పింది. "నిత్య స్వాస్థ్యం" అన్నాడు గనుక ఆ మాటలు నేటికిని వర్తిస్తాయని కొందరంటారు, కాని "everlasting" అంటే "యుగాంతంవరకు" అని అర్థం కావచ్చు. సబ్బాతు (ఏడవ దినం) ఆచరణ "నిత్య నిబంధన" అని పిలువబడింది (లేవీయకాండము 24:8); క్రొత్త నిబంధనలో (నూతన మరణ శాసనం) క్రైస్తవుల "ప్రత్యేక" దినం వారంలో మొదటి దినం (అపొస్తులుల కార్యములు 20:7). [4]దావీదు, సొలొమోనుల రాజ్యము యూఫ్రటీస్ "నదివరకు" విస్తరించినట్టు నీవు గమనించవచ్చు (2 సమూయేలు 8:3; 1 రాజులు 4:1, 24 చూడు). [5]దేవుడు తమతో చేసిన నిబంధనను వారు అనుసరించక పోయినట్టయితే, ఆ "మంచి దేశంనుండి వారు త్వరగా నశించిపోవుదురని" యెహోషువ ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు (యెహోషువ 23:15, 16).

## నీవు సరియైన మార్గంలో ఉన్నావా?



# మనలను అధిగమించి జీవించుట

# (రోమా 12:1, 2)

> కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి (రోమా 12:1, 2).

క్రైస్తవుడు ఆత్మ సంబంధమైన ఒక నూతన కొలపరిమాణంలో జీవిస్తాడు: రూపాంతరం పొందిన మానసిక స్థాయిలో అతడు నడుస్తాడు (రోమా 12:2). మనం పొంది జరిగించేవాటన్నిటిని మించి “దీని దాటి” మనం వ్రాయునట్లు దేవుడు అడిగాడు.

ఆయన క్షమాపణను పొందడాన్ని అధిగమించి ... దేవునితో మనం నడుస్తాం. పాపముల క్షమాపణతో తృప్తిపొందుమని మన తండ్రి మనలను కోరలేదు. కడుగబడిన దానిని అధిగమించి, క్షమాపణ దేనికి ద్వారం తెరిచిందో దానిలోనికి ప్రవేశించి ఆయనతో జీవించుదాం. దైవ చిత్తానుసారమైన దుఃఖమంటే, దేవునితో మనకున్న సంబంధాన్ని అవి నాశనం చేసినందున మన పాపముల విషయమై మనం పశ్చాత్తాపపడ్డాం. పాప మార్గాన్ని విడిచిపెట్టడానికి క్షమాపణ అనేది దైవిక విధానమైయుంది, దేవునితో నడ చుటలో నూతన స్వాతంత్ర్యాన్ని కౌగలించుకునే మార్గమైయుంది.

మనం అనుభవించిన ఏర్పాట్లను మించి ... యితరుల దీవెనలను వెదకుదాం. మనం యితరులకు దీవెనగా ఉండునట్లు దేవుడు మనలను దీవించాడు. ఇశ్రాయేలు దేశములకు వెలుగుగా ఉండునట్లు ఆయన ఇశ్రాయేలు దేశాన్ని భద్రపరచాడు. ఆయన ఆజ్ఞను మనం విన్నాం. దాన్ని నెరవేర్చడంలో కాలం గడపడానికి ఆశ కలిగియున్నాం. ఆయన మనలను నడిపించినప్పుడు, నశించినవారిని రక్షించడానికి అక్రమ గుహలలో గుండా ఆయన అడుగుజాడలు మనలను నడిపించినా మనం వెంబడించుదాం.

మనకు ఏమి అవసరమని కావాలని అడుగుతామో దాన్ని దాటి ... ఆయన మనకు చేసినదానికి స్తుతించడంలో పని కలిగియుందాం. మనకు ఏమి కావాలని మనం తలంచుతామో మన ప్రార్థనలు ఎక్కువగా ఆ జాబితాలతో కూడినవైయుంటాయి. ఆత్మ సంబంధమైన ఎదుగుదల అంటే, మన విన్నపాలను అధిగమించి దేవుడు ఎవరైయున్నాడు, తన కుమారుని పంపడం ద్వారా ఆయన మనకేమి చేశాడు దానియందు ఆనందించడమై యుంది. మనం విన్నపంనుండి స్తుతికి, మనవినుండి మనకు ఏమి ఉందో దాన్ని అభినందించడానికి వెళ్లదాం.

మనకొరకు జీవించుటను దాటి ... యితరులతో యితరుల కొరకు బ్రదుకుదాం. భూ జనులందరిని హృదయానికి తీసికొని తన హృదయముతో ప్రార్థించి స్తుతించాలని దేవుడు మనలను కోరుతున్నాడు. పౌలు మనలను యిలా కోరాడు: "కక్షచేతనైనను వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకని నొకడు తనకంటె యోగ్యుడని యెంచుడి" (ఫిలిప్పీయులకు 2:3).

ఆత్మ సంబంధమైన జీవితాన్ని అనుభవించుడని దేవుడు కోరగా యేసు (సశరీరుడు గానున్న) దినములలో శాస్త్రులు, పరిసయ్యులు మతం కొరకు స్థిరపడిపోయారు. వారిని క్రీస్తునొద్దకు నడిపించడానికి ధర్మశాస్త్రాన్ని వెంబడించుడని ఆయన వారిని కోరాడు, క్రైస్తవ యుగము యొక్క నిజమైన మతమది. ధర్మశాస్త్రము మూలము, అంతం కాదు – అది దారియే, సాధింపబడినది కాదు. వారు ధర్మశాస్త్రంతో ఆగిపోయారు, కాని ఏ జీవితానికి తెచ్చుటకు ధర్మశాస్త్రం రూపింపబడిందో దానికి వెళ్లవలసినదిగా దేవుడు వారిని కోరాడు. దేవుని (సంగతులు) కార్యాలు మన ఆగుచోట్లు కాకుండ నిశ్చయించు కుందాం. అయితే, దేవునితో సంబంధ బాంధవ్యాలు సహవాసం ఉండే చోట్లకు దేవుని కార్యాలు మనలను తోడుకొని పోనిద్దాం.

ఒకతను యిలా అన్నాడు, "దినంలో 'thank you' అని ఎంత తరచుగా ఒక మనిషి చెప్పుతాడో గమనించడంవలన ఒక వ్యక్తి యొక్క శీలాన్ని ఒకడు చూడగలడు." ఆలాగే "thank you" అని దేవునికి ఒకడు ఎంత తరచుగా అనడం గమనించడం వలన ఒక వ్యక్తి యొక్క ఆత్మ సంబంధమైన నిజ శీలమైయుంటుంది.

*ప్రార్థనలో, నిన్ను దాటి*
*ఈ ఆత్మ సంబంధమైన (పరిధిని) "పరిమాణాన్ని దాటి"*
*జీవించడానికి దేవుడు ప్రసాదించిన*
*సామర్థ్యం కొరకు దేవుని స్తుతించు.*

ఎడ్డీ క్లోయర్

---

This lesson is a reprint from Eddie Cloer, *Come, Let Us Magnify the Lord* (Searcy, Ark.: Resource Publications, 2004), 14-16.

# మన వరములను కనుగొనుట
## (రోమా 12:3-8)

క్రైస్తవ జీవితం యొక్క పలు విషయాలు రోమా 12:3–8లో నిర్వచించబడ్డాయి. క్రీస్తు ద్వారా దేవుని మహా కనికరము మనకు విస్తరింపజేయబడిన కారణాన (రోమా 3:23, 24; 6:3) ధర్మశాస్త్రానికి వేరుగా, నూతన జీవిత విధానంలో జీవించాలి (6:1–5, 12–15). ఆ నూతన జీవితం జీవించాలంటే మనం సంపూర్ణంగా ప్రభువునకు సమర్పించుకోవాలి, ఏ విధమైన దాపరికం లేకుండ ఆయన కొరకు జీవించాలి (12:1, 2). మనం సంపూర్ణంగా మనలను క్రీస్తుకు అప్పగించుకోవాలంటే అర్థం – దేవుడు మనకు అనుగ్రహించిన సామర్థ్యాలను మనకు చేతనైనంతవరకు ఆయన సేవలో ఉపయోగించాలి (12:3–8). క్రైస్తవులకు లభ్యమయ్యే ఏడు "వరములు" రోమా 12లో పేర్కొనబడ్డాయి: (1) ప్రవచనం, ప్రసంగించడం లేక ప్రకటించడంగా నేను దాన్ని భావిస్తాను – "యెహోవా సెలవిచ్చునదేమనగా" అని ప్రవక్తలు పలికినట్టుగా మాట్లాడాలి; (2) పరిచర్య, లేక సేవ; (3) ఉపదేశం; (4) హెచ్చరిక, లేక ప్రోత్సహించుట; (5) యిచ్చుట; (6) నడిపించుట; మరియు (7) కరుణించుట లేక దయ కలిగియుండుట.

రోమా 12:3–8లో తేటపరచబడనిదేమంటే, ఉపదేశము క్రైస్తవులు, వ్యక్తులకు ఎలా వర్తిస్తుందో తేటగా లేదు. "నాకు ఏమి సామర్థ్యాలున్నాయి?" అని నీవు ఆశ్చర్యపడ వచ్చు; "నా వరములను నేనెట్లు తెలిసికొనగలను?"; "దేవుని సేవలో నా తలాంతులను నేనెట్లు ఉపయోగించగలను?" మన మూల వాక్యాన్ని చర్చిస్తుండగా ఈ ప్రశ్నలను మనం ఆలోచించుదాం.

### మనకు వరములున్నాయా?

"దేవుడు నాకొక వరమిచ్చినట్టు నేనెట్లు తెలిసికొనగలను?" అనే ప్రశ్నతో ఆరంభించుదాం. జవాబు చెప్పక ముందు, దేవుడు నీకు యివ్వనిదేమో నిశ్చయంగా తెలిసికొనడానికి రెండు సంగతులను ప్రస్తావించుతాను. ఆయన నీకు అద్భుతమైన ఏ వరములను యివ్వలేదు; అద్భుతాలుండే కాలం గతించిపోతుంది గనుక. మొదటి శతాబ్దంలో అద్భుత వరములు అనుగ్రహింపబడిన క్రైస్తవులవలె నేడు ఎవడూ స్వస్థపరచ లేడు లేక భాషలతో మాట్లాడలేడు. పైగా, నేటి క్రైస్తవులకు ఆయన లభ్యం చేసిన ప్రతి

*డేవిడ్ రోపర్ వద్దనుండి నోట్:* నేను రోమా 12:3–8 మీద పని చేస్తుండగా, ఒక ప్రసంగంలో నా సహోదరుడు Coy ఉపయోగించిన ఉదాహరణ నాకు గుర్తొచ్చింది. ఆ ఉదాహరణను నేను Coyని అడిగినప్పుడు, అతడు దాన్ని ఉపయోగించి ప్రసంగపు కాపీని నాకు పంపాడు. Heritage Christian University, Florence, Alabamaలో 25 ఆగష్టు 2004 రిట్రీటులో అతడు ప్రసంగించాడు. ఈ స్టడీలో ఆ సందేశమంతా ఉపయోగించడానికి Coy దయతో అనుమతించాడు.

వరమును దేవుడు నీకు ప్రసాదించలేదు. క్రొత్త నిబంధన (రచనా) కాలంలో ఉనికిలో ఉన్న ప్రతి వరముతో క్రైస్తవులను దేవుడు బలపరచనట్టయితే (1 కొరింథీయులకు 12:29-31 చూడు), ఆయన నేడు తన పిల్లలకు ప్రతి వరమును అనుగ్రహించరు - ప్రతిదీ చేయగలనని తలంచకు - ప్రభువు సంఘంలో అవసరమైన ప్రతి పనిని జరిగించగలనని తలంచకు.

ప్రతిదీ చేయగల సామర్థ్యాన్ని దేవుడు మనకు ప్రసాదింపకపోయినా, ఏదో ఒకదాన్ని జరిగించడానికి ఆయన మనకు శక్తినిచ్చాడు! మత్తయి 25:14-30లో చెప్పబడిన "తలాంతులు" డబ్బు మొత్తాలు, మనం ఉపయోగించుతున్నట్టు "తలాంతులు" కావు. అయినా, "అయిదు తలాంతులు," "రెండు తలాంతులు," "ఒక తలాంతు" ప్రజలు రాజ్యంలో ఉన్నారని ఆ ఉపమానం బోధిస్తుంది - అయితే ఏ "తలాంతూ లేనివారు" లేరు. రాజ్యంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక తలాంతు ఉంది (మనం ఆ పదాన్ని వాడుతున్నట్టు); ప్రతి క్రైస్తవునికి ఏదో ఒక సామర్థ్యం, ఏదో ఒక వరం ఉంది.

నీకు ఏ వరమూ లేదు అనడం అటు నీతిగాని, యిటు వినయంగాని కాదు. మనకున్న తలాంతులు లేవని చెప్పడానికి మూల వాక్యం మనలను ప్రోత్సహించదు. మనలను గూర్చి ఆలోచించుకొనదగిన దానికంటే "ఎక్కువగా తలంచుకొనకూడదని" కోరుతుంది. మనలను గూర్చి తలంచుకొనవలసిన దానికంటే తక్కువగా కూడ తలంచు కొనకూడదు. "నేను ఏమి చేయలేను" అని తలవంచి మెల్లగా మాట్లాడే వ్యక్తి, "నాకు తలాంతు ఉంది ప్రభువు పనికొరకు నేను దాన్ని వాడతాను" అనేవానికంటే శ్రేష్ఠమైన క్రైస్తవునిగా తన్నుతాను రుజువు చేసికొనలేదు.

## మన వరములేవో మనం ఎలా తెలిసికోగలం?

ఇది మనలను రెండవ ప్రశ్న వద్దకు నడిపిస్తుంది: "ప్రతి క్రైస్తవునికి కనీసం ఒక తలాంతు లేక వరము లేక సామర్థ్యము ఉన్నట్టయితే, నాకేముందో నేనెలా తెలిసికోగలను?" దేవుడు ఏమి చేయడానికి నిన్ను బలపరచాడో నీవు గుర్తించడానికి రెండు మార్గాలున్నాయి.

### అడగవలసిన విషయం

"సహజంగా ఏమి చేయడానికి నాకు చేతనౌతుంది?" అని నిన్ను నీవు మొదటిగా అడు గుకోవాలి. ఏమి చేయడానికి నీకు కుదురుతుంది? నీవు ఏమి చేయడానికి యిష్ట పడతావు? నమ్మకమైన క్రైస్తవుల అంగీకారం పొందడానికి నీవు ఏమి చేస్తావు? ఆయన రాజ్యములో వాడునట్లు ఏ ప్రత్యేకమైన తలాంతును దేవుడు నీకు యిచ్చాడో దానిని యితరులు గుర్తించవచ్చు.

క్రీస్తు శరీరములో నీ పాత్రను గుర్తించేలా సహాయపడడానికి ప్రత్యేకించి రోమా 12:3-8 వెలుగులో, దీర్ఘకాలం ఆఫ్రికాలో మిషినెరిగా ఉండిన Eldred Echols మాట్లాడగా నేను విన్న చిన్న సంఘటన యిక్కడుంది. అతడు దీన్ని Michigan Christian College చాపల్ సర్వీస్‌లో మాట్లాడాడు.[1]

నీవు ఒక జన్మ దినపు పార్టీలో ఉన్నావనుకో. క్రీస్తునందు ఒక ప్రియమైన సోదరి

కొరకు ఒక క్రైస్తవ స్త్రీ ఈ పార్టీని ఏర్పాటు చేసింది. ఏడెనిమిది జంటలు స్థానిక సంఘానికి చెందినవారు అక్కడున్నారు. మరియు వారందరు ఎంజాయ్ చేస్తున్నారు. అంతవరకు పార్టీ చాల అద్భుతంగా ఉంది. అలంకారాలు కనుల పండుగగా ఉన్నాయి. సంభాషణ యింపుగా ఉంది. సహవాసము ఎంజాయ్‌బుల్‌గా ఉంది, భోజనం రుచిగా ఉంది.

పార్టీ తారాస్థాయికి చేరుకుంది. దానిని ఏర్పాటు చేసిన ఆ సోదరి ఆనందంతో ఉప్పొంగిపోయింది. అందంగా అలంకరించిన బర్త్‌డే కేకును తేడానికి గదిలో ప్రవేశించింది.[2] ప్రధాన అతిథి సంతోషంతో చప్పట్లు కొడుతోంది. "హేపీ బర్త్‌డే టు యు ... హేపీ బర్త్‌డే టుయు" అంటూ వారందరు పాడనారంభించారు. తటాలున ఆతిథ్యం ఏర్పాటు చేసిన ఆమె కాలుజారి క్రిందపడిపోయింది. కేక్ బోర్లాపడింది, మెత్తగా ఉండే క్రీమ్ భాగం అంతా చితికి నేలమీద, గోడలమీద సమీపంగా ఉన్న అతిథుల మీద పడింది. ప్రతి ఒక్కరు పాడడం నిలిపారు, స్తంభించిన నిశ్శబ్దం నెలకొంది. విందు ఇస్తున్న ఆమె నేలమీద పడింది, ఆమె దుస్తులవైపు, చెడిపోయిన కేక్‌వైపు, అస్తవ్యస్తమైన పార్టీ తీరు చూస్తూ ఎక్కి ఎక్కి యేడ్వసాగింది. నీవేమి చేస్తావు?

- ఏ సంకోచం లేకుండా నీవు త్వరగా ఆమె వద్దకు వెళ్లి, ఆమె ప్రక్క మోకాళ్ల మీద కూర్చుండి, ఆమెను ఓదార్చడానికి చేతులు చాపి ఆమెను కౌగలించి, ఆమె మనసు తేలికపరచే చమత్కారంతో ఆమెకు సహాయపడ నీవు చూడవచ్చు.
- పాత బట్టగాని, మాప్‌గాని తెచ్చి నీవు దాన్ని తుడిచి శుద్ధిచేయవచ్చు. చితికిన కేక్ ముద్దను తీసి వస్తువులు శుభ్రం చేయవచ్చు.
- పడిపోయిన ఆమె వద్దకు వెళ్లకుండానే, "కంగారుపడకు అంతా బాగౌతుందిలే" అన్నట్టి ప్రోత్సాహకరమైన మాటలను ఆమెతో మాట్లాడియుండవచ్చు. "ఇంతవరకు యిది ఎంత అద్భుతమైన పార్టీగా ఉందో! కేకు లేకుండా మనం సరదాను కొనసాగించవచ్చునని" తక్కినవారితో నీవు అనవచ్చు.
- తక్షణం చేయవలసిన దానిని గురించి ఆలోచించి ప్రభువు చిత్తాన్ని అనుసరిద్దామని అక్కడున్న సభ్యులను కోరడానికి నీవు ముందుకు రావచ్చు. "సహోదరుడు గాని, సహోదరి గాని అవసరతలో ఉంటే, అట్టివారికి సహాయం చేయమనే ప్రభువు మాటలను జ్ఞాపకం చేసికొనండి అని నీవు అన్నావు. బైబిలు ఏ మంటుందంటే, ..." అప్పుడు యాకోబు 2:15–17 కోట్ చేయి.
- ఈ చిన్న సంఘటనలో మనమందరం నేర్చుకోవలసిన పాఠాన్ని నీవు చూడవచ్చు. "మేరీ, నీవు దీని విషయంలో కలవరపెట్టబడవచ్చు, కాని దీనినుండి మనం ఏమి నేర్చుకొనగలం? ఒలికిపోయిన కేకో పాడై పోయిన పార్టీయో మన అనుభవంలోని మహా గొప్ప విపత్తు కాదు. మనం **కేక్** పాఠాన్ని గుర్తుంచుకోగలం: 'నిత్యుడగువానిని పట్టుకొని

ఎల్లప్పుడు భద్రంగా ఉండవలసి యుంది' " అన్నట్టు నీవు ఏదైనా చెప్పవచ్చు.

- కేక్ పాడయ్యింది గనుక మరొక కేక్ అవసరమనే నిర్ణయాన్ని నీవు చూడవచ్చు. ఒక ప్లేటులో నీవు కొంత డబ్బువేసి, దాన్ని చుట్టునున్న వారి వద్దకు పంపుతూ, మరొక కేక్ కొనడానికి అందులో డబ్బు వేయమని నీవు కోరవచ్చు.
- వెంటనే పరిస్థితిని సమీక్షించి, ఏమి చేయాలో చూచి, అలా చేయబడేలా నీవు చూడవచ్చు. "అది సరి, యోనా, నీవు మేరీని ఓదార్చు. రూతూ నీవు ప్రిస్కిల్లతో కలిసి ఈ చిందరవందరను శుభ్రం చేయడానికి అవసరమైనది ఎందుకు చేయకూడదు? జాన్ నీవు కలెక్షన్ తీసికో, మత్తయి వెళ్లి కేక్‌ను కొనుక్కొస్తాడు. కేక్ కట్టింగ్‌ను తిరిగి ఏర్పాటు చేసి, అప్పుడు బహుమానాలను యిద్దాం. ఈ మధ్య కాలంలో, జోసఫ్ నీవు మమ్ములను కొన్ని పాటల్లో ఎందుకు నడిపించ కూడదు?" అని నీవు అన్నావు.

నీవు ఏమి చేయ మనస్సు కలిగియుంటావు? అని నేను నిన్ను మరల అడుగుతున్నాను. నీ జవాబు నీ మనస్సులోనే ఉంచుకో, రోమా 12:3-8ను వర్తింపజేయ చూద్దాం:

- నీవు వెంటనే వెళ్లి ఆ స్త్రీని ఆదరించాలనే మనస్సు నీ కుంటే, కరుణించు వరము నీకుంది.
- అనుకోకుండగనే నీవు క్లీన్ చేయనారంభించితే, నీకు పరిచర్య చేసే వరముంది.
- ప్రతి ఒక్కరితో ప్రోత్సాహకరమైన మాటలు నీవు పలుకనారంభించినట్టయితే, నీకు హెచ్చరించే లేక ప్రోత్సహించే వరముంది.
- ప్రస్తుత పరిస్థితిలో ప్రభువు చిత్తం చేద్దామని యితరులను అర్థించితే, నీకు "ప్రవచన" వరముంది ("ప్రభువు కొరకు మాట్లాడడం").
- ఆ ఆకస్మిక సంభవంలో నేర్చుకోవలసిన పాఠాలున్నాయని నీవు ఆలోచించి యితరులతో ఆ పాఠాలను పంచుకో నారంభించినప్పుడు, నీకు ఉపదేశించే వరముంది.
- ఇచ్చుటవలన భౌతిక అవసరత తీర్చవచ్చునని నీవు చూడగలిగి - నీవు యివ్వడానికి యిష్టపడి యివ్వడానికి యితరులను అర్థించినట్టయితే - నీకు ఔదార్యపు వరముంది..
- చేయవలసిన ప్రతిదానిని నీవు చూచి, దాన్ని చేయనారంభించి, యితరులకు పనులను అప్పగించ - ప్రజలు నీ సలహాలను అనుసరించ గోరినట్టయితే - నీకు నాయకత్వపు వరముంది.

అవుట్‌లైన్ చేయబడిన ప్రత్యుత్తరాలకు సంబంధించి, "అలాటి పరిస్థితికి స్పందించడం అనవసరం అని నీవు తలంచవచ్చు!" నీవు రైటు కావచ్చు. వరాలన్నీ విలువైనవి, ఒకదానికంటే మరియొకటి శ్రేష్ఠమైనదేమీ కాదు. ఆ యా పరిస్థితులలో తక్కినవాటికంటే కొన్ని ఎక్కువ ప్రయోజనకరమైనవై ఉంటాయి. ఇప్పుడు వర్ణించబడిన దృశ్యంలో, కరుణించే, పరిచర్య చేసే వరములు ఎక్కువ ప్రయోజనకరమైనవని మనం తలంచవచ్చు. అయినా, రోమా 12 (దానికి సంబంధించిన లేఖన భాగాలనుండి) మనమందరం ఒకే రకమైనవారం కాదని, మనకు వెవ్వేరు వరాలున్నాయని మనం నేర్చుకోవలసియుంది. ఒకే పరిస్థితికి వెవ్వేరుగా మనం స్పందిస్తామని దాని అర్థం. ఇతరులు మనవలె స్పందించలేదని మనమెన్నడూ వారిని తృణీకరింపకూడదు.

ఆలాటి పరీక్ష తీసికొనడంవలన, లేదా నీ సొంత భావాలవైపు తిలకించడంవలన, దేవుడు ప్రసాదించిన సామర్థ్యాలను తేటగా గ్రహించవచ్చు. నేను ఏమి చేసియుండే వాడను? నాకు నిశ్చయంగా తెలియదు. నేను ఆదేశాలు జారీచేసేవానిగాను తాను మాప్ (తుడిచే దాని) కొరకు వెదకే వ్యక్తి ఉంటుందని నా భార్య తలంచుతుంది.

ఆ పరిస్థితిలో సంగతి ఏమైనా, ఉపదేశించే వరము నాకుందని గట్టి నమ్మకం కలిగియున్నాను. "ఉపదేశించే వరము" అంటే నా అర్థం ఏమంటే, నేను ఎరిగినదానిని (లేక నాకు తెలుసునని నేను తలంచేదానిని) యితరులతో పంచుకొనడానికి మనస్సు కలిగియున్నాను - ఎదుటివారు వినదలచుకున్నా లేకపోయినా. ఇటీవల బంగళాదేశ్ ప్రయాణం తరువాత, మా అల్లుడు Dan బంగ్లాదేశ్ గురించి ఒక ప్రశ్న అడిగాడు. "బంగళాదేశ్ ఎక్కడుంది?" అని. కొందరు ఆ ప్రశ్నకు కొన్ని మాటల్లోనో లేక ఒక వాక్యంలోనో జవాబు చెప్పుతారనుకొంటా. నా జవాబు బంగ్లాదేశ్ యొక్క నాగరి-కత, భూగోళం, చరిత్రను గూర్చి ముప్పై నిమిషాల ప్రసంగం చేశాను. "ఒకే ప్రశ్న అడగడంలో నేను తప్పు చేశాను. నేను ఎన్నడూ ఊహించనంత సమాచారాన్ని బంగ్లాదేశ్ గురించి తెలిసికొన్నాను" అని తరువాత Dan యింటిలో చెప్పాడు. నాకు అది వరం (కొందరు దాన్ని "శాపమని" తలంచవచ్చు) - ఉపదేశించే వరం. నిజమైన ఉపదేశకుడు చెప్పాలని అనుకుంటాడు - వినేవారెవరికైనా తాను ఎరిగిన సంగతిని పంచుకోవాలనే ఆశ కలిగియుంటాడు.

అది ఒక ఉదాహరణ. తన పరిచర్యలో వాడడానికి దేవుడు తన పిల్లలైనవారికి కనీసం ఒక్క తలాంతైనా యిచ్చియుంటాడు. సహజమైన నీ అభిలాషలను నీవు ఆలోచించినట్టయితే, ప్రభువు సంఘంలో పరిచర్య కొరకైన నీలో అణగియున్న శక్తి విదితమై ఉంటుంది.

**ప్రయత్నించవలసినది**

నీకు ఫలాని వరముందో లేదో కనుగొనడానికి దాన్ని ప్రయత్నించి చూడు! "Have a go" అని ఆస్ట్రేలియా స్నేహితుడంటాడు. ఏదో ఒక క్రొత్తది నీవు ప్రయత్నించేవరకు నీలో ఉన్న సామర్థ్యం నీవు ఎన్నడూ కనుగొనలేకపోవచ్చు. తానెన్నడు ప్రయత్నించ కుండనే, "నాకు పాడే వరము లేదు" అని ఒకడు చెప్పవచ్చునా?

మహా గొప్ప ఉపదేశకులు, ప్రసంగీకులు, పాటలు నడిపించేవారు, ఆ పని చేయక ముందు - ప్రయత్నించక ముందు, వారికి ఆలాటి సామర్థ్యం ఉందా అని సందేహించారు - మరియు కొందరి విషయంలోనైతే - వారు ప్రయత్నించారు - ప్రయత్నించారు, ప్రయత్నించారు! ఎట్టకేలకు, యింతకు ముందు చేయని ఒక విషయాన్ని సాధించగలిగి నట్టు నేర్చుకున్నారు. వాస్తవానికి, వారెన్నడు చేయలేమని తలంచినవారే ఆ పనులలో బహు నిపుణులైనట్టుగా రూపొందారు.

నీ వరమును, వరములను నీవు కనుగొనక ముందు, నీ సహజమైన అభీష్టాలు, సామర్థ్యాలు ఏమైయున్నట్టు యితరులు నీయందు చూస్తారో మొదట దాన్ని గూర్చి ఆలోచించు. రెండవది, క్రొత్త కార్యకలాపాలను ప్రయత్నిస్తునే ఉండు. అడుగున పాతిపెట్టబడిన నేర్పులు లేక నైపుణ్యాలు నీకు ఉండవచ్చు. నీ తలాంతులను వృద్ధి చేసికొనడానికి ప్రయత్నించడంలో నీవు వాటిని కనుగొనగలవు.

## మన వరాలను వాడడం ఎందుకు ప్రాముఖ్యం?

అడుగవలసిన మూడవ ప్రశ్న యిది: "దేవుడు నాకు ప్రసాదించిన వరములను కనుగొని వాటిని ఆయన పరిచర్యలో వాడినప్పుడు ఏమి జరుగుతుంది?" దేవుడు నిన్ను సంసిద్ధునిగా ప్రత్యేకించి చేసిన విధానంలో నీవు దేవుని సేవించినప్పుడు, రెండు సంగతులు జరుగుతాయి. (1) రాజ్యములో నీవు సఫలతను కలిగి ఉంటావు. ఇంకొకరు బాగుగా నెరవేర్చగల దానిని నీవు ప్రయత్నించేదానికి బదులు, నీవు బాగుగా చేయగలిగింది నీవు చేసినట్టయితే, నీవు తక్కువ తలాంతు ఉన్నదాన్ని చేసి యివ్వగలిగిన దానికంటెను, సంఘ అభివృద్ధికి నీవు ఎక్కువ సమర్పించువాడవైయుంటావు. (2) నీవు ఎక్కువ సంతోషిస్తావు. "గుండ్రటి రంధ్రాల్లో" "చతురస్రంగా ఉన్న మేకులను" పట్టించడం కష్టంగా ఉంటుంది అది "సంతోషం" కలిగించదు. మనకు వరంగా కలిగింది, మనం చేయగలిగింది స్థిరంగా క్రమంగా చేస్తే క్రైస్తవ జీవితం భరించలేని భారంగా కాక, ఆనందమయంగానూ, ఉత్సాహవంతంగానూ ఉంటుంది.

## వారి వరములను కనుగొనుటకు మనం క్రైస్తవులకు ఎలా సహాయపడగలం?

మరో ప్రశ్నను ఆలోచించు: "ఇతర క్రైస్తవులు వారి వరములను, రాజ్యములో వారి స్థానాలను కనుగొనగలుగునట్లు వారికి మనం ఎలా సహాయపడగలం?" మూడు ఆలోచనలు గుర్తుకొస్తున్నాయి.

(1) దేవుని వరములను గూర్చిన సత్యాన్ని సహోదరులకు ఉపదేశించు. ప్రత్యేకించి, దేవుని పిల్లలలో ప్రతివానికి కనీసం ఒక తలాంతైనా దేవుడు యిచ్చాడని, మరియు సంఘంలో ప్రతి పాత్రయు (పని)యు విలువైనదేయని, ఒకరి పనిని మరియొకరు తక్కువగా చూడకూడదని, మరియు మనకున్న ఏ సామర్థ్యమైనా దేవుని రాజ్యంలో మనం ఉపయోగించాలని గ్రహించేలా సహాయం చేయి.

(2) తమ వరములను పరిశోధించి కనుగొనగలుగునట్లు ప్రజలకు అవకాశాలు కల్పించబడేలా సహాయపడు. స్థానిక సంఘంలో వివిధ రకములైన సేవలకు ఎన్ని అవకాశాలు ఉంటాయో – ప్రతివారికి అవకాశం కలిగేలా చూస్తే – ఒక మినిస్ట్రీ – సంఘము యొక్క ఆత్మ సంబంధమైనదియు, సంఖ్యాపరమైనదియునైన ఎదుగుదలకు అతడు లేక ఆమె విలువైన సమర్పణను చేయగలరు.

(3) సంఘంలో వ్యక్తులను ప్రోత్సహించు, వారు ఎరుగని తలాంతులు వారికి ఉండినట్లు నీకు కన్పించే, లేదా వారు దేవుని పరిచర్యలో వాడని తలాంతులున్నట్టు నీకు తోచేవాటిని ప్రోత్సహించు. "నీవు గొప్ప సువార్తికుడుగా లేక ఉపదేశకుడుగా అవుతావని నేను తలంచుతున్నాను," లేదా "నీ సామర్థ్యంతో నీవు అద్భుతమైన సలహాదారుడిగా" లేదా "నీవు పెద్దగా రూపొందే లక్షణాలున్నాయని" అంటే, అటు సంఘానికిని, యిటు దేవునికిని గొప్ప సేవ చేసినవాడవైయుంటావు.[3]

## ముగింపు

ముగింపుగా, నా సొంత అనుభవానికి నన్ను మళ్లనిమ్ము. ఇతరులకున్న కొన్ని నైపుణ్యాలు నాకు లేకపోవచ్చు. పరిచర్యలోని కొన్ని ఏరియాల్లో అనేకులు ఎక్కువ సఫలతను కలిగి ఉండవచ్చు. నేను మాత్రం ఉపదేశించగలను. కొందరికి, ఉపదేశించడం శ్రమగా ఉండవచ్చు. ఆయా సమయాల్లో ఉపదేశించడం కష్టంగాను, భారంగాను ఉండవచ్చు – కాని నాకు మాత్రం అలా కాదు. అసలు, నేను ఉప దేశించడానికి యిష్టపడతాను. నాకు విషయం బాగా తెలిసినప్పుడు, అందరూ శ్రద్ధను చూపుతున్నప్పుడు పాఠాన్ని సంతోషంగా వింటున్నప్పుడు, నేను వేరొకరికి నా అర్హతను ఇవ్వను. నా ప్రార్థన ఏమిటంటే, నీ వరములను నీవు తెలుసుకుని, సంతృప్తికరంగానూ, మహిమాన్వితంగానూ వాటిని ఉపయోగించు.

కాయ్ రోపర్

---

సూచనలు

[1]I adapted this from Eldred Echols, who said that he had heard it from someone else. A similar illustration is found in Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans,* Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 236. The illustration used by Barton, Veerman, and Wilson revolves around a destitute family attending a worship service. [2]నీ సమాజంలో జనమ్మదినపు కేక్ లేనియెడల ఒక పండుగకు సంబంధించిన ప్రత్యేకమైన ఆహారపు విషయాన్ని ఉదహరించు. [3]క్రైస్తవ స్త్రీలు చేయునట్లు ప్రోత్సహించే కొన్ని విషయాలను నీవు చేర్చ గోరవచ్చు.